

ప్రత్యేకం..సులభం..
- ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వెబ్‌సైట్
- లబ్ధిదారులు ఫిర్యాదు చేసేందుకు అవకాశం

6

ఉపాధి కూలీలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

తాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : ఉపాధి హామీ పనులు చేసేచోట కూలీలకు ఇబ్బం దులు కలుగ కుండా ఏంచర్యలు తీసుకుంటున్నారు?

ఎంపీడీవో : ఉపాధిహామీ పనులు చేసే చోట ఎండకు కూలీలు ఇబ్బంది లు పడకుండా వడదెబ్బ తగలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ లు అందుబాటులో ఉంచుతున్నాం.

ఆంధ్రజ్యోతి : గ్రామాల్లో పారి శుధ్యంపై ఎలాంటి చర్యలు తీసు కుంటున్నారు ?

ఎంపీడీవో : గ్రామాల్లో పారిశుధ్య పనులను ప్రతిరోజు చేపడుతున్నాం. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని పంచాయ తీ సిబ్బందికి సూచనలు చేస్తూ పనుల ను పర్యవేక్షిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఇంటి పన్నులు ఎంత వరకు వసూలు చేశారు?

ఎంపీడీవో : మండలంలో ఇప్పటి వరకు ఇంటి పన్నులను 75శాతం వసూలు చేశాం. వందశాతం పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకుం టున్నాం. ప్రజలందరు ఇంటి పన్నులను చెల్లించి సహకరించాలి. ఇంటి పన్నుల చెల్లింపుతోనే గ్రామాల్లో అభివృద్ధి మరింత ముం దుకు పోతుంది. - తాండూర్

రంగ్ బర్సే..



మంచిర్యాలలో హోలీ వేడుకల్లో మహిళలు

- అంబరాన్నంటిన హోలీ సంబరాలు
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు, మహిళలు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీలు, వీధుల్లో సందడి నెలకొంది. చిన్నారులు, యువతీ, యువకులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. డప్పుచప్పుళ్లతో ఊరే గింపుగా వెళ్తూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు నిర్వహించుకున్నారు. వీ ధులన్నీ రంగుల హరి విల్లులను తలపించాయి. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

- జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీల హోలీ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని రం గులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.
- సంజీవయ్య నగర్‌లో గల ఆశ్రమ పాఠశాలలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాస్టల్ సంక్షేమాధికారి నైతం లక్ష్మణ్ విద్యార్థులతో కలిసి నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకున్నారు.
- మంచిర్యాలలోని డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ క్లబ్ సభ్యులు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, సంపత్‌కుమార్, మహేష్, అనంతరెడ్డి, మహేష్, శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

గర్మిళ్ల: మంచిర్యాల పట్టణంలో హోలీ పండగ వేడుక లు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని బాయ్స్ స్కూల్ గ్రౌండ్‌లో ఫిట్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో వేడుకల ను నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. కార్యక్రమంలో సెంటర్ అధ్యక్షుడు దార కుమారస్వామి, తుల ఆంజనేయులు, చంద్రకాంత్, అశోక్, దేవరాజు, శ్రీనివాస్‌రెడ్డి, హనుమాండ్లు పాల్గొన్నారు. అలాగే పట్టణం లోని ఆది త్య ఎన్‌క్లేవ్ కాలనీలో కాలనీవాసులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసంలో హోలీపండగ సంబరాల ను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయ కులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమలో నాయకులు లక్ష్మణ్, సంతోష్, ఉత్తేజ్, రమేష్ పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



మంచిర్యాలలో నృత్యాలు చేస్తున్న ఫిట్‌నెస్ సెంటర్ సభ్యులు



హోలీ సంబురాల్లో రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా

సంస్కృతి, ఐక్యతకు ప్రతీక హోలీ

భారతీయ సంస్కృతి, ప్రజల ఐక్యతకు ప్రతీక హోలీ పండగ అని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో పలువురు అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రంగులు చల్లుకుని ఒకరికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మనుషుల మధ్య ప్రేమానురాగాలను పండగలు తెలియ జేస్తాయని, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకో వాలని పేర్కొన్నారు. హోలీ రంగుల పండగ మాత్రమే కా దని, ప్రజల ఐక్యతకు పండగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, దుర్గా ప్ర సాద్, రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, పురుషోత్తం, రాజేంద్ర ప్రసాద్ పంచాయతీ అధికారుల సంఘం నాయకులు శ్రీపతి బాపు పాల్గొన్నారు..

(చిత్రాలు 7లో..)

హోలీ పండుగ జీవితాలను రంగుల మయం చేయాలి

రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా

మంచిర్యాల క్రైం, మార్చి 14(ఆంధ్రజ్యోతి): హోలీ పండు గ అందరి జీవితాల్లో రంగులమయం కావాలని రామ గుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. శుక్రవారం రామగుండంపోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా హోలీ సంబురాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా రామగుండం సీపీ అధికా రులకు, సిబ్బందికి రంగులుపూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది పరస్పరం రంగులు పూసు కోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు అంద జేశారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్రరావు, ఏసీపీ రమేశ్, నర్సింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, సీఐలు హరీశ్, ఎస్ఐలు, ఆర్ఎస్ ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ముసుగు తొలగింపు

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు



చౌరస్తాలో ముసుగు తొలగించి ఉన్న ఎన్టీఆర్ విగ్రహం

లక్సెట్టిపేట, మార్చి 14(ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో గల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత నందమూరి తారక రామారావు స్టాచ్ ముసు గును ఎట్టకేలకు అధికారులు తొలగించారు. ఈనెల 13వ తారీ కున ఆంధ్రజ్యోతి దినపత్రికలో వచ్చిన కోడ్ ముగిసింది ముసుగు తొలగలే... అనే వార్త కథనానికి అధికారులు స్పందించారు. ఎమ్మె ల్సీ ఎన్నికల ముందు ఎన్నికల కోడ్ అమలు వచ్చిందంటూ మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి వేసిన ముసుగును శుక్రవారం చక చకా తొలగించి శుభ్రం చేసి జనానికి దర్శనం ఇచ్చేట్లు ఉంచారు సంబంధిత అధికారులు.

ఘనంగా అనభేరి ప్రభాకర్‌రావు వర్ధంతి

గర్మిళ్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అనబేరి ప్రభాకర్‌రావు 77వ వర్ధంతిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపంవద్ద సామాజిక కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో తొలి అమరుడు, సైదా పోరాటంలో నిజాం పాలన నుంచి విముక్తి జరగాలని అలుపెరుగని పోరాటం చేసిన సమర యోధుడు ప్రభాకర్‌రావు అని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సుధాకర్‌రావు, మల్లయ్య, రాధేశ్యామ్, రఘుపతిరావు, వెంకటేశ్వర్ రావు, మల్లికార్జున రావు, వైకుంఠం, జనార్ధన్‌రావు, సత్యనారాయణ, శివశేఖర్ పాల్గొన్నారు.



అమరవీరుల స్థూపం వద్ద ప్రభాకర్‌రావుకు నివాళులర్పిస్తున్న సామాజిక కార్యకర్తలు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

గర్మిళ్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : తెలం గాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల గౌరవ మర్యాదలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ ఎస్ నాయకులు మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, తోట తిరుపతి, ఎర్రం తిరుపతి, పడాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంగుట్టలో వైభవంగా పౌర్ణమి జాతర

- సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



గూడెంలో సత్యదేవుడిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి, మార్చి14 (ఆంధ్రజ్యోతి): మండలం లోని శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం వైభవంగా పౌర్ణమి జాతర జరిగింది. ఉదయం నుంచే గూడెంలో వేలాది మంది భక్తు లు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆలయ సమీపంలోని పవిత్ర గోదావరిన నదిలో పుణ్య స్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకొని సత్యదే వుడిని దర్శించుకొని భక్తులు అభిషేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కుటుంబసమేతంగా సత్యనారాయణ స్వామి వ్ర తాలను నోముకున్నారు. వచ్చిన భక్తులకు దేవ స్థానం ఆధ్వర్యంలో అన్నదానం, స్వామి వారి తీర్థప్రసాదాలను అంద జేసినట్లు ఆలయఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.



సత్యనారాయణ స్వామి వ్రతాలను చేస్తున్న భక్తులు

గర్మిళ్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల గోదావరినది తీరంలోని గౌతమేశ్వరాలయంలో పౌర్ణమి సంద ర్భంగా శుక్రవారం వాసవీక్లబ్ ఆధ్వ ర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. 26జంటలు వ్రతాల్లో పాల్గొన్నాయి. రాత్రి వనితా క్లబ్ ఆధ్వర్యంలో పౌర్ణమి వెన్నెల పారా యణం, లలిత పారాయణం, విష్ణు సహస్ర పారాయణాలను నిర్వహించా రు. ఈ కార్యక్రమాలకు ఈరంటి కళా వతివెంకటేశ్వర్లు దాతగా సహకరిం చారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ రీజి యన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, ప్రోగ్రాం చైర్మన్ శ్రీనివాస్, రీజన్ సెక్రటరీ నల్మా సు ప్రవీణ్, ఆలయ ఫౌండర్ శ్రీదేవి, సురేందర్, మహేష్, సత్యనారాయణ, సంగీత, గాయత్రి, సునీత పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంలో కదలిక



- రాళ్లవాగులో ప్రారంభమైన సాయిల్ టెస్ట్ పనులు
- రూ. 13.50 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో నిర్మాణం

రాళ్లవాగు వంతెన నిర్మాణానికి సాయిల్ టెస్ట్ చేస్తున్న సిబ్బంది

మంచిర్యాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని రాళ్లవాగుపై హై లెవల్ వంతెన నిర్మాణానికి ఎట్టకే లకు మోక్షం లభించింది. రాళ్లవాగులో సాయిల్ టెస్ట్ పనులను కాంట్రాక్టర్ ప్రారంభిండంతో వంతెన నిర్మాణానికి మార్గం సుగమం అయింది. స్థానిక బైపాస్ రోడ్డులోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద ఉన్న కాజువే బ్రిడ్జి స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు 10 మార్చి 2024న భూమి భూ మిపూజ చేశారు. సరిగ్గా ఏడాది తరువాత బ్రిడ్జి నిర్మాణ పనులకు ముహూర్తం కుదరడంతో ప్ర జలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాజువే వంతెనతో ఇంతకాలం ఇబ్బందులు పడుతున్న రంగంపేట, పవర్ హౌజ్ కాలనీ, అండాళమ్మ కాలనీల ప్రజల కష్టాలు హై లెవల్ బ్రిడ్జితో తీరనున్నాయి.

●2005లో కాజువే నిర్మాణం...

పట్టణంలోని లక్ష్మీటాకీస్ ప్రాంతాన్ని, పాత మంచిర్యాల సమీ పంలోని రంగంపేటను కలిపేందుకు 2005లో సుమా రు రూ. 80 లక్షల అంచనా వ్యయంతో రాళ్లవాగుపై పైపు లతో కూడిన కాజువే వంతెన నిర్మించారు. బైపాస్ రోడ్డులోని తెలంగాణ అమ రుల స్థూపం నుంచి వంతెన మీదు గా ప్రజలు ఆయా ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగి స్తారు. అంతకు ముందు వంతెన లేని సమయంలో ఆ ప్రాంత ప్రజలు పట్టణానికి రావా లంటే పాత మంచిర్యాల మీదుగానో, అండాళమ్మ కాలనీ మీదుగా ఎంసీసీ క్వారీ రోడ్డులో ఐదారు కిలో మీటర్లు ప్రయాణించేవారు. దీంతో ప్రజలకు దూర భారం పెరగడంతోపాటు అధిక వ్యయ ప్రయాసలకు గురి అయ్యేవారు. కాజువే వంతెన నిర్మాణం తరు వాత కేవలం అర కిలోమీటర్ ప్రయాణించి పట్టణానికి చేరు కుంటున్నారు. పాలు విక్రయిస్తూ జీవనం సాగించే రంగంపేట ప్రజలు ఈ వంతెన గుండానే ప్రయాణి స్తారు. అలాగే విద్యా ర్థులు ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా వంతెనపై నుంచి రాక పోకలు సాగిస్తుంటారు. రాళ్లపేట, బైపాస్ రోడ్డు ప్రాంతంలోని ప్రజలు ఇప్పటికీ కా జువే వంతెన పై నుంచి పాత మంచిర్యాల మీదుగా ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తారు.

●వరదలకు కూలిన వంతెన...

రాళ్లవాగుపై తాత్కాలికంగా నిర్మించిన కాజువే 2019లో కురి సిన భారీ వర్షాల కారణంగా కుప్పకూలిపోయింది. అప్పటి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కూలిన బ్రిడ్జిని పరిశీలిం చారు. దాదాపు ఐదేళ్లు గడుస్తున్నా ప్రజా ప్రతినిధులుగానీ, మున్సిపల్ పాలక వర్గం గానీ శాశ్వత పరిష్కారం చూపలేదు. కూలినచోట తాత్కాలికంగా మట్టిపోసి రాకపోకలను పునరుద్ధ రించేవారు. దీంతో ప్రతి యేటా వర్షాకాలంలో..

(తరువాయి 7లో)

ముస్లింలకు ఇఫ్తార్ విందు

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రిటౌన్, మార్చి14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 1వజోన్ అసరమసీద్‌లో శుక్ర వారం ముస్లీం ఇఫ్తార్ విందులో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ మాసం అని పేర్కొన్నారు. అల్లా దీవె నలు ముస్లిం కుటుంబాలపై ఉండాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అసరమసీద్ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు అవగాహన

● నేహా, ఆయుర్వేద వైద్యాధికారిణి



ఆంధ్రజ్యోతి : ఆయుర్వేద వైద్యం గ్రామాల్లో అందించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

వైద్యాధికారిణి : గ్రామాల్లో ఆయు ర్వేద వైద్యశిబిరాలు నిర్వహించి ప్రజల కు అవగాహన కల్పిస్తున్నాం. దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే తీసుకోవల్సిన చర్యల ను వివరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : అయుర్వేద వైద్యంతో ఎలాంటి వ్యాధులు దూరమవుతాయి?

వైద్యాధికారిణి : దీర్ఘకాలికంగా వ్యాధులను ఆయుర్వేద మందుల వాడా కం, ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నాం. ఆయుర్వేద మందుల వాడకం వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు.

ఆంధ్రజ్యోతి : అసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా?

వైద్యాధికారిణి : అయుర్వేద ఆసుపత్రిలో అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా దీర్ఘకాలికంగా మోకాళ్లనొప్పులు, కీళ్లవాతం, తదితర వాటికి అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి.

\- బెజ్జూరు, ఆంధ్రజ్యోతి

మద్యం పట్టివేత

కాగజ్‌నగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లోని ఓ కిరణా షాపులో బెల్టు షాపు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం దాడులు నిర్వహించి రూ.7 వేల విలువ గల మద్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై సుధాకర్ తెలిపారు. దుకాణ యజమాని ఈదుల లక్ష్మారెడ్డిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

ప్రత్యేకం..సులభం..

● ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వెబ్‌సైట్

● లబ్ధిదారులు ఫిర్యాదు చేసేందుకు అవకాశం



వాంకిడి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు తమ అప్లికేషన్ వివరాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్ తీసుకొచ్చింది. తమ దరఖాస్తు ఏ దశలో ఉంది. సర్వే చేశారా.. ఇల్లు మంజూరైదా.. ఏ జాబితాలో ఉంది అని వివరాలు తెలియక చాలా మంది ఆందోళన చెందుతున్నారు. దీంతో ఒక్క క్లిక్ తోనే ఈ వివరాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం వెబ్‌సైట్ అందుబాటులోకి తీసుకొచ్చింది.

● మొదటి విడతలో...

మొదటి విడతలో మండలానికి ఒక గ్రామానికి ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెండు నియోజకవర్గాల పరిధిలో 2,391 ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో సిర్పూర్ నియోజకవర్గానికి 1,324, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 1,067 ఇళ్లు మంజూరు చేశారు. ఈ ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ప్రారంభానికి ముందే అర్హుల జాబితాను గ్రామ, వార్డుసభల్లో ప్రకటించారు. కాగా చాలా మంది తమకు అర్హతఉన్నా జాబితాలో చోటు దక్క లేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారుల సూచన మేరకు మళ్లీ దరఖాస్తులు అంద జేశారు. క్షేత్ర స్థాయిలో సర్వేచేసి నివేదికలు పంపిం చగా చాలా మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర య్యాయి. ఇళ్లు మంజూరైన విషయం గానీ, ఏజాబి తాలో పేరు ఉందన్న విషయం తెలియక చాలా మంది ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారు వివరాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక వెబ్ సైట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆధార్, మొబైల్ నంబర్, రేషన్‌కార్డు, అప్లికేషన్ నంబరు సాయంతో తమ పేరు ఉందా అని పరిశీలించుకునే అవకాశాన్ని కల్పించింది. దీనిద్వారా దరఖాస్తు స్థితిని తెలుసుకోవడం సులభమవుతుంది. మరోవైపు ఫిర్యాదు చేసుకునే అవకాశం సైతం కల్పించింది.

తెలుసుకోవడం సులువు..

ముందుగా ఇందిరమ్మ ఇళ్ల అధికారిక వెబ్ సైట్‌లోకి వెళ్లాలి. https://indirammaindlu. telangana.gov.inను ఓపెన్ చేయాలి. ఆధార్ లేదా సెల్‌ఫోన్ నంబరు, రేషన్‌కార్డు, దరఖాస్తు నంబరు. నాలుగింటి లో దేన్నయినా నమోదు చేసి గో అనే ఆప్షన్‌పై క్లిక్ చేయగానే లబ్ధిదారుడి పూర్తి వివరాలు కనిపిస్తాయి. సర్వే చేసిన అధికారి పేరు, సెల్ ఫోన్ నంబరు. దరఖాస్తు స్థితి తెరపై కని పిస్తాయి. ఇందులో ఏమైనా ఫిర్యాదు చేయాలనుకుంటే దానిపై క్లిక్ చేసి సెల్‌ఫోన్ నంబరు నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. ఆ తర్వాత పేరు, చిరునామా, ఇతర వివరాలు పొందు పర్చాలి. ఈ దశ దాటగానే ఫిర్యాదుల విభాగం కనిపిస్తుంది. ఇక్కడ క్లిక్ చేయగానే పలు రకాల ఐచ్ఛికాలు కనిపిస్తాయి.

● ఐచ్ఛికాలు ఇలా..

● సర్వేయర్ సందర్శించలేదు. సర్వే తీరుపై సంతృప్తి చెందలేదు. అధికారులు సర్వే సక్రమంగా చేయలేదు. ప్రజాపాలనలో దరఖాస్తు చేయలేదు. మధ్యవర్తితో సమస్య ఎదురవుతుంది. డబ్బు డిమాం డ్ చేస్తున్న సర్వేయర్ వీటిలో నుంచి దరఖాస్తుదారు ఎదుర్కుంటున్న సమస్యను ఎంచుకొని ఫిర్యాదు వివరాలు రాయాల్సి ఉంటుంది. అనంతరం ఏదేని ధ్రువపత్రాన్ని అప్‌లోడ్ చేసి సబ్‌మిట్ చేయాలి. వెంటనే మొబైల్ ఫోన్‌కు ఫిర్యాదు నంబరు వస్తుంది. దాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలి. కొద్దిరోజుల తర్వాత ఫిర్యాదు వివరాలు తెలుసుకోవచ్చు.

పండగ పూట విషాదం

\- నదిలో స్నానం చేస్తుండగా నీట మునిగి యువకుడి మృతి


రాజ్‌కుమార్(ఫైల్)

వేమనపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన కంపెల రాజ్‌కుమార్ (21) శుక్రవారం ప్రాణహిత నదిలో నీట మునిగి మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజ్‌కుమార్ శుక్రవారం హోలీ సందర్భంగా బంధువులతో రంగులు చల్లుకుని ఉత్సాహంగా గడిపాడు. అనంతరం కంపెల నవీన్, గుమ్మెల సాయికృష్ణ, బక్కి రాకేష్, చింతల అభిరామ్‌లతో కలిసి స్నానం చేసేందుకు రాజ్‌కుమార్ న దికి వెళ్లాడు. వీరిలో ఇద్దరు బహిర్భూమికి వెళ్లగా మరో ఇద్దరితో కలిసి రాజ్ కుమార్ నదిలోపలికి వెళ్లడంతో ఈత రాక నీటిలో మునిగి గల్లంతయ్యాడు. దీంతో తోడు వెళ్లిన వారు వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకులు నది వద్దకు చేరుకున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ నది వద్దకు చేరుకుని గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. కొంత సేపటికి రాజ్‌కుమార్ మృతదేహం లభించడంతో మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. రాజ్‌కుమార్ తండ్రి చిన్నప్పుడే చని పోగా తల్లి లక్ష్మీ కూలి పనులు చేసుకుంటూ కొడుకును చదివిస్తోంది. రాజ్‌కుమార్ చెన్నూరులోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఉన్న ఒక్కగా నొక్క కొడుకు చేతికందే సమయంలో ఇలా మృతిచెందడంతో తల్లి లక్ష్మీ రోధిస్తున్న తీరు అందర్ని కలిచివేసింది. మతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సింగరేణి కార్మికుడి ఆత్మహత్య

మంచిర్యాల క్రైం, మార్చి 14(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం గర్మిళ్లకు చెందిన సింగరేణి ఉద్యోగి వీర్ల శ్రీధర్(43) ఆత్మహత్యకు పాల్పడినట్లు మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శ్రీధర్ సింగరేణి ఉద్యోగి. కొంతకాలంగా మద్యానికి బానిసై తరుచూ భార్యతో గొడవ పడేవాడు. పిల్లలు పెద్ద అవుతున్న తాగుడు మానడం లేదని భార్య శ్రీకారి మందలించడంతో మనస్తాపానికి గురైన శ్రీధర్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు రోహన్, వచన్ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువకుడి బలవన్మరణం

కౌటాల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలం గురుడపేటకు చెందిన తలండి రవి (35) పురుగుల మందు తాగి గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై మధూకర్ తెలిపారు. రవి కొంత కాలంగా తాగుడుకు బానిసయ్యాడు. గురువారం హోలీ ఆడి మద్యం మైకంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కాగజ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ శివారులో అగ్నిప్రమాదం..

● అప్రమత్తతతో తప్పిన ముప్పు


మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

నెన్నెల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): గొళ్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి పెను ప్రమాదం తప్పింది. గ్రామ శివారు ఒర్రెలోని పొదలకు గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం మధ్యాహ్నం నిప్పు పెట్టారు. ఒర్రెలోని పొదలు కాలుతూ దాదాపు అరకిలోమీటరు మేర మంటలు వ్యాపించాయి. ఎస్సీ కాలనీకి అతి సమీపానికి మంటలు రావడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. పోలీసులకు, ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది గంట పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. ఏ కొంత ఆలస్యమైన కాలనీలోని ఇళ్లన్నీ బుగ్గిపాలయ్యేవని ప్రజలు పేర్కొన్నాంప. సకాలంలో ఫైర్ ఇంజన్ చేరుకోవడంతో ముప్పు తప్పిందన్నారు. ఎస్సై ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ముస్లింలకు ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ రంజాన్ పండుగలో ముస్లింలు నిష్ఠతో ఉండడం అభినందనీయమని చెప్పారు. ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ సహనం, సహకార భావన రంజాన్ నెలలోనే ఉంటుందన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లింలకు పవిత్రమైనదని చెప్పారు. శాంతియుత వాతావరణలో ముస్లింలు కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

యూనియన్ల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు


హోలీ వేడుకల్లో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. తమ, తమ కార్యాలయాల వద్దకు చేరుకొని నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు. సంబరాల్లో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్, ఏరియా ఉపాధ్యక్షుడు శంకర్ రావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు గొర్ల సంతోష్, అన్వేష్‌రెడ్డి, ఉత్తేజ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు రఫీక్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

పాత మంచిర్యాలలో కుక్కల బెడద

● పట్టించుకోని అధికారులు


పట్టణంలో తిరుగుతున్న కుక్కల గుంపు

మంచిర్యాల క్రైం, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పాత మంచిర్యాల అంబేద్కర్ కాలని, పూరేళ్లకొత్తవాడలో కుక్కల బెడద ఎక్కువైంది. పదుల సంఖ్యలో కుక్కలు రాళ్లవాగు సమీపంలో పిచ్చికుక్కలు తిరుగుతూ అంబేద్కర్ కాలని, పూరేళ్ల కొత్తవాడలో పాదచారులను వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలు, చంటిపిల్లలు బయటికి రావాలంటే భయానికి గురవుతున్నారు. లేగదూడలను, ఆవులను సైతం పలు సార్లు దాడి చేశాయి. దీంతో అటువైపుగా వెళ్లాలంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో అంబేద్కర్ కాలనీతో పాటు హనుమాన్ నగర్‌లో పిచ్చి కుక్క స్వైర విహారం చేస్తూ పలువురిపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయి. పిల్లలు ఒంటరిగా వెళితే కుక్కలు వెంట పడుతూ తరుముతున్నాయి. మున్సిపాలిటి అధికారులకు పలు సార్లు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారిం చాలని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలు కనిపిస్తే తరుముతున్నాయి..



పిల్లలు ఒంటరిగా బయటకు వెళ్లినా తరుముతున్నాయి. ఎన్ని సార్లు వాటిని తరిమి కొట్టినప్పటికీ పదే పదే వస్తున్నాయి. గేటు తీయలంటే భయమేస్తోంది. వాహనదారులు వెళ్లే సమయంలోనూ వెంట పడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వాటి బెడదను నివారించాలి.

\- సాధన, గృహిణి

లక్ష్యానికి చేరువలో..

● మందమర్రి మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి

● ప్రజల వద్దకు వెళుతున్న సిబ్బంది

మందమర్రి టౌన్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మందమర్రి మున్సిపాలిటీకి 2024.25 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నుల లక్ష్యం 2 కోట్ల 30 లక్షల 50 వేలు నిర్దేశించారు. ఈ నెల 31తో పన్నుల వసూళ్ల లక్ష్యం ముగియనుంది. ఇప్పటి వరకు కోటి 38 లక్షలు పన్నులను వసూలు చేసి 75 శాతం సాధించారు. మిగిలిన 25 శాతం సాధించేందుకు మున్సిపాలిటీలో కమిషనర్ రాజలింగు ఆదేశాల మేరకు 6 టీములుగా ఏర్పడి వసూళ్లు చేస్తున్నారు. మున్సిపాలిటీలో 24 వార్డులు ఉన్నాయి. వాటికి వార్డు ఆఫీసర్లు 23 మంది ఉన్నారు. వారి ఆద్వర్యంలో ప్రతి రోజు పన్నుల వసూళ్లు చేపడుతున్నారు. మున్సిపాలిటీలో 13616 గృహాలు ఉన్నాయి. దుకాణ సముదాయాలు 600 పైగా ఉన్నాయి. దీనిలో సింగరేణి కార్యాలయాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 34 లక్షల పన్నులు సింగరేణి యాజమాన్యం నుండే వసూళ్లు అవుతున్నాయి. 18 రోజులలో లక్ష్యం పూర్తి చేయాల్సి ఉండగా ఆటో ద్వారా పన్నులు చెల్లించాలని వార్డుల వారీగా ప్రచారం చేపడుతున్నారు. మున్సిపాలిటీలో 52381 మంది ప్రజలు ఉన్నారు. పన్నుల విషయంలో మున్సిపల్ సిబ్బంది ఎవరికి కూడా సమయం ఇవ్వకుండా సకాలంలో వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వసూళ్లకు సంబంధించి కమిషనర్ సమీక్ష చేస్తున్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని అనుకున్నదానికంటే ముందే సాధించాలని సిబ్బందికి ఆయన సూచిస్తున్నారు. మందమర్రి మున్సిపాలిటీలో పన్నులు వసూళ్ల వేగం పెంచేందుకు మరో రెండు రోజుల్లో స్పెషల్ డ్రైవ్ టీములను పెంచడానికి దృష్టి సారించారు. వార్డు ఆఫీసర్లతో కూడా మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి లక్ష్యాన్ని అధిగమిచేందుక సూచనలు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది అంకిత భావంతో పని చేస్తే లక్ష్యాన్ని తప్పక సాధిస్తామని ఆయన తెలిపారు.


ఆస్తి పన్ను వసూలు చేస్తున్న సిబ్బంది

సింగరేణి రిటైర్డ్ కార్మికుడి అదృశ్యం


నముండ్ల లక్ష్మయ్య

కమాన్‌పూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలం అల్లీపూర్(రేగడిమద్దికుంట) గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు నముండ్ల లక్ష్మయ్య మంగళవారం సాయంత్రం అదృ శ్యమయ్యాడు. గోదావరిఖని పట్టణంలోని సింగరేణి సంస్థ 7ఎల్ఈపీ బొగ్గుగనిలో పనిచేస్తు 2013లో పదవి విరమణ పొందాడు. అనంతరం సొంతూరు అల్లీపూర్‌లో స్థిరపడ్డాడు. ఇటీవల అతని భార్య మర ణించడంతో అల్లీపూర్‌నుండి కమాన్‌పూర్ మండలం లోని రొంపికుంటలోని కూతురు పులిపాక పుష్ప ఇంటికి పదిహేను రోజుల క్రితం వచ్చాడు. మార్చి 11న మంగళవారం సాయంత్రం 4గంటల ప్రాంతంలో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు కమాన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు నంబర్‌కు 8712 656523కు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల నంబర్లు 7981756443చ 7989574705లలో కూడా సమాచారం ఇవ్వాలని కోరారు.

వారసంతల్లో వసతులు కరువు

» కొనుగోలుదారులు, వ్యాపారులకు ఇక్కట్లు

» పట్టించుకోని అధికారులు


ఇరుకుగా ఉన్న వారసంత స్థలం

సిర్పూర్(టి), మార్చి 14 (ఆంధ్రజ్యోతి): వారసంతల ద్వారా ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం వస్తున్నా కనీసం సంతలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు నోచుకోకపోవడం లేదు. తాగునీరు, షెడ్లూ, ఫ్లోరింగ్, సిమెంట్ దిబ్బలు, వేసవిలో నీడ ఏర్పాట్లు ఉండాలి. కానీ అధికారులు పట్టించుకోక పోవడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిర్పూర్ (టి) మండల కేంద్రంలో పంచాయతీ పరిధిలో 27 గ్రామాల ప్రజలు వారం రోజులు సరిపడా నిత్యావసర వస్తువులు, కూరగాయలు, సరుకులు, ఇతర వస్తువులు కొనుగోలు కోసం చేయడానికి వారసంతకు వస్తుంటారు. సిర్పూర్(టి) వార సంతకు కేటాయించిన స్థలం అన్యాక్రాంతం కావడంతో చిరు వ్యాపారులు కౌటాల-బెజ్జూరు ప్రధాన రహదారిపై విక్రయిస్తున్నారు. దీంతో వారసంతకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం వారి సంత వేలం నిర్వహించి డబ్బులు తీసుకుంటున్నారు తప్ప అక్కడ సౌకర్యాలపై దృష్టి సారిచడం లేదు. ఈ విషయాన్ని తాము సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. వారసంతో సరిపడా స్థలం లేక పోవడంతో రోడ్డుపక్కనే విక్రయాలు చేపడుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ రోడ్డు పై ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కొనుగులుకు వచ్చే వినియోగదరులు సైతం అక్కడే వాహనాలు నిలిపి ఉంచుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వారసంతలో సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇబ్బందులు తొలగిస్తాం..



వారసంతలో ఇబ్బందులు తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. ఇటీవల రూ.3 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సులబ్‌కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నాం. వారసంతలో షెడ్ల నిర్మాణం కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం

\- తిరుపతి, ఈవో, సిర్పూర్(టి)


రోడ్డుపై కొనసాగుతున్న వారసంత


బెల్లంపల్లిలో హోలీ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


నస్పూర్ పట్టణంలో..


చెన్నూర్‌లో..


మందమర్రిలో..

అంబరాన్నంటిన.. హోలీ సంబరాలు

లక్షెట్టిపేట/నస్పూర్/దండేపల్లి/జన్నారం/కలెక్టరేట్/గర్మిళ్ల/చెన్నూర్/భీమారం/జైపూర్/మందమర్రిటౌన్/రూరల్/నెన్నెల/బెల్లంపల్లి/వేమనపల్లి/కాసిపేట/కన్నెపల్లి...

జిల్లా వ్యాప్తంగా హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతులు, మహిళలు కూడా వేడుకల్లో పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా వేడుకల్లో పాల్గొని అందరినీ ఉత్సాహ పరిచారు. మంచిర్యాల, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు,చిన్నయ్యలు హోలీ ఆడారు. కలెక్టర్‌తో పాటు సీపీ కూడా వేడుకల్లో పాల్గొన్నారు. కింది స్థాయి ఉద్యోగులు వారికి రంగులు చల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


మంచిర్యాలలో వేడుకల్లో పాల్గొన్న ప్రజలు


దండేపల్లిలో చిన్నారులు..


. డీసీపీ భాస్కర్‌కు రంగులు పూస్తున్న సీపీ


సీపీ అంబర్‌కిషోర్ ఝాకు రంగులు పూస్తున్న పోలీసు సిబ్బంది


హోలీ ఆడుతున్న చిన్నారి ..


కాసిపేటలో..


నెన్నెలలో..


హోలీ వేడుకల్లో ఆదిత్య ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు


మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఇంట్లో హోలీ సంబరాలు..


మంచిర్యాలలో..

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీఐ శశిధర్‌రెడ్డి, సీఐ, మందమర్రి



మందమర్రి టౌన్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు సులువుగా అరికట్టవచ్చని, ఎలాంటి సంఘటనలు జరిగినా కెమెరాల నుంచి తప్పించుకోలేరని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు.

ఆంధ్రజ్యోతి : మందమర్రి సర్కిల్ పరిధిలో ఎన్ని సీసీ కెమెరాలు ఉన్నాయి ?

సీఐ : మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రిలో 400, రామకృష్ణాపూర్‌లో 500, కాసిపేటలో 100, దేవాపూర్‌లో 150 కెమెరాలు అమర్చబడ్డాయి.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు సీసీ కెమెరాలు అను సంధానం చేయబడ్డాయా..?

సీఐ : సర్కిల్ పరిధిలోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట, దేవాపూర్ పోలీస్ స్టేషన్లకు సీసీ కెమెరాలు అనుసందానం చేయబడ్డాయి. రోడ్డు ప్రమాదాలతో పాటు ఇతర సంఘటనలు జరిగితే సీసీ కెమెరాలను పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నాం. ఎప్పటికప్పుడు వాటిని మానిటరింగ్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు అమర్చారా ? లేదా ?

సీఐ : జాతీయ రహదారికి సీసీ కెమెరాలు అమర్చలేదు. వాటిని అమర్చే బాధ్యత రహదారి నిర్వాహకులదే. ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాలతో పాటు బైక్ రైడింగ్‌లు జరుగుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని రహదారి నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లాం. రహదారిపై తప్పకుండా సీసీ కెమెరాలు అమర్చేలా చర్యలు చేపడతాం. సీసీ కెమెరాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరిగినా తెలిసిపోతుంది. అలాంటప్పుడు తప్పు చేసిన వారు తప్పించుకునే అవకాశం ఉండదు. ప్రజలు కూడా తమ తమ కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే చోరీలు జరిగినప్పుడు నిందితులు వెంటనే దొరికే అవకాశం ఉంటుంది.

ఆంధ్రజ్యోతి : గంజాయి నిర్మూలనకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

సీఐ : గంజాయి నిర్మూళనకు సంబంధించి రామగుండం సీపీ, మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నాం. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిపించేందుకు పోలీసులు క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. మందమర్రిలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో కూడా విస్తృతంగా యాంటీ డ్రగ్స్‌కు సంబంధించి ప్రచారం చేస్తున్నాం. గంజాయి విక్రయించినా, సేవించిన వారిపై చట్టపరంగా చర్యలు చేపడుతున్నాం. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. చెడు అలవాట్లకు బానిస అయితే జీవితం అంధకారంలోకి వెళ్తుందన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన



మంచిర్యాల, లక్షెట్టిపేటలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గర్మిళ్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తుందని, దీన్ని ప్రజలందరు గమనిస్తున్నాననన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు గోగుల రవీందర్, ఎర్రం తిరుపతి, పడాల రవీందర్, శంకర్, గట్టయ్య, రుపతి, రవీందర్, ప్రశాంత్, భానుచందర్, అమృత్‌రాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమారం : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, నాయకులు రాము, కళావతి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించే గొంతులను మూసేయడం సరికాదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తే ఎవరూ ప్రశ్నించరని ఎమ్మెల్యే సస్పెండ్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. పోలీసులు నాయకులు చేస్తున్న నిరసనను బగ్నం చేసారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై-2 రామయ్యకు వినతిపత్రం అందజేశారు. డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిన్నయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు రాజన్న, శ్రీకాంత్, నాయకులు సురేష్, చాంద్, ఇంతియాజ్ ఉన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలు సహించరు

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రిటౌన్, మార్చి14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలు సహించే పరిస్థితిలో లేరని వాస్తవాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తెలుసుకుంటే బాగుంటుం దని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ధ్వజమెత్తారు. శుక్రవారం మందమర్రిలో విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ అనికూడ చూకుండా ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎలా మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15నెలల కాలంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తోందని, అంది ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. ఖజానా మొత్తం ఖాళీ చేశారని, అప్పులు మిగిల్చి వెళ్లారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని పేద రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందని విమర్శించారు. ఈరాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తే ప్రగతి పథంలో తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే అన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఏదో విధంగా ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయడం చేతకాదు గానీ ఇప్పుడు ఇచేస్తున్న ప్రభుత్వాన్ని నిందించడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ ఇయ్యకుండా పాలించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్యే అన్నారు. నిరుద్యోగుల ఉసురు ఊరికే పోదు అన్నారు. రైతుల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అనంతరం పార్టీ నాయకులతో హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఐక్యతను చాటిచెప్పే పండుగ హోలీ అన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భీమారం, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : భీమారం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్‌వీ నాయకులపై ఫిర్యాదు

జన్నారం, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కందుల మదు, విజయరావులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు సోహైల్‌షా శుక్రవారం జన్నారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తేఊరుకో మన్నారు. స్థాయి తెలుసుకుని వ్యవహించాలని, నోటికి ఎంతొస్తే అంత మాట్లాడడం సరైంది కాదన్నారు. సీఎం స్థాయి వ్యక్తులపై వ్యాఖ్యలు చేస్తే గొప్ప అనుకుంటున్నారు కావచ్చు కానీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయి నాయక్, తరుణ్, రాజేష్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంలో కదలిక..

(5వ పేజీ తరువాయి)

రాళ్లవాగు ఉప్పొంగినప్పుడల్లా వంతెన నీట మునిగి మట్టి కొట్టుకుపోవడం, తరువాత యథాతదంగా తాత్కాలిక చర్యలు చేపట్టడం ఆనవాయితీగా మారింది. కాజువే వంతెననిర్మాణానికి ముందు అదే ప్రాంతంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలనే ప్రతిపాదన ఉండేది. అయితే 2005కు పూర్వం ఆ ప్రాంతం పెద్దగా అభివృద్ధి చెందకపోవడంతో అప్పటి పాలకులు కాజువే వంతెనతో సరిపెట్టారు. కాల క్రమంలో రంగంపేట ప్రాంతం విపరీతంగా అభివృద్ధి చెందడం, సమీపంలో కొత్త కాలనీలు ఏర్పాటు కావడంతో ప్రజల సౌకర్యార్థం హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలనే ప్రతిపాదనలు తెరమీదికి వచ్చాయి. పాలకులు సైతం హైలెవల్ బ్రిడ్జి ఆవశ్యకతపై అనేక సార్లు ప్రస్తావనకు తెచ్చారు. అయితే దశాబ్దాలు గడిచినా వంతెన నిర్మాణం కేవలం ప్రతిపాధనలకే పరిమితం అయిందిగానీ ఆచరణలోకి రాలేదు.

●రూ. 13.50 కోట్లతో హై లెవల్ వంతెన...

ప్రజల విన్నపాల మేరకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కి రాల ప్రేం సాగర్‌రావు ప్రత్యేక శ్రద్ధతో కాజువే స్థానంలో హై లెవల్ వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (టీయూఎఫ్‌ఐడీసీ) నిధులు రూ. 13.50 కోట్లతో హై లెవల్ వంతెన నిర్మాణానికి గత ఏడాది భూమి పూజ చేశారు. హై లెవల్ వంతెన నిర్మాణంతో అవతలి వైపు ఉన్న పాత మంచిర్యాల, రంగంపేట, పవర్ హౌజ్ కాలనీ, అండాళమ్మకాలనీ ప్రజలకు రాకపోకలు సులభతరం కానుండగా, ఆయా ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు అనేకం ఉన్నాయి. తెలంగాణ అమరవీరుల స్థూపం మొదలుకొని వాగు అవతలివైపు సుమారు 200 మీటర్ల పొడవుతో వంతెన నిర్మాణం జరుగనుండగా, మొత్తంగా రూ. 20 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా.

●సాయిల్ టెస్ట్‌తో చిగురిస్తున్న ఆశలు..

హై లెవల్ వంతెన నిర్మాణానికి కాంట్రాక్టర్ సాయిల్ టెస్ట్ పనులు ప్రారంభించడంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రెండు రోజులుగా సిబ్బంది రాళ్లవాగులో సాయిల్ టెస్ట్ పనుల్లో నిమగ్నమయ్యారు. సాయిల్ టెస్ట్ పూర్తయి, వంతెన నిర్మాణానికి సంబంధిత అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇస్తే త్వరలో పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉ న్నాయి.

మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ


మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కన్నెపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : కన్నెపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మహర్షి వాల్మీకి విగ్రహాన్ని బోయ వాల్మీకి సంఘం నాయకులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోనే కన్నెపల్లి మండల కేంద్రంలో మొదటి వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకాలు చేశారు. విగ్రహ ఏర్పాటు సందర్భంగా విందు బోజనాలను ఏర్పాటు చేసి అందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో బోయ వాల్మీకి సంఘం అధ్యక్షుడు పల్ల వెంకటి, ఉపాధ్యక్షులు నారాయణ, కోశాధికారి పోచయ్య, పున్నం, కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

రెబ్బెన, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగ అమర్చుతుండగా షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. రెబ్బెన ఎస్సై డిచంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన పొల్క రమేశ్(45) అనే వ్యక్తి గురువారం రాత్రి వన్యప్రాణుల వేటకు వెళ్లాడు. విద్యుత్ తీగలను అమరుస్తున్నాడు. ఈ క్రమంలో అతడికి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని రెబ్బెన సీఐ బుద్ధస్వామి పరిశీలించారు.

హోలీ సంబరాలు

- జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన వేడుకలు
- పాల్గొన్న అధికారులు
- ఉత్సాహంగా రంగులు చల్లుకున్న మహిళలు, యువకులు, చిన్నారులు



నృత్యం చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే



వాంకిడిలో హోలీ ఆడుతున్న యువకులు



కౌటాలలో వేడుకల్లో పాల్గొన్న సీఐ, ఎస్సై



కాగజ్‌నగర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శుక్రవారం హోలీ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. . జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సవాల్లో పాల్గొన్నారు. గురువారం సాంప్రదాయం ప్రకారం కామదహనం నిర్వహించారు. మరుసటి రోజు హోలీ వేడుకలు నిర్వహించారు. దీనిని ఆధారంగా శుక్రవారం ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే యువకులు, పిల్లలు, మహిళలు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగలు చల్లుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగిపోయాయి. పట్టణంలోని రావులవాడ, టీఆర్‌నగర్, సందీప్‌నగర్, బజారువాడి, దశ్నాపూర్, జన్కాపూర్ తదితర ప్రాంతాలలో చిన్న పిల్లలు మహిళలు యువతి యువకలు తేడా లేకుండా రంగులు చల్లుకున్నారు. జిల్లాలో నిర్వహించిన హోళి వేడుకల్లో ప్రజలు ఎక్కువగా సహజ రంగులకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, ఏఎస్పీలు ప్రభాకర్‌రావు, చిత్తరంజన్, డీసీఆర్బీ డీఎస్పీ కరుణాకర్, సీఐలు రవిందర్, సత్యనారాయణ, బుద్దె స్వామి, రాణాప్రతాప్ పాల్గొన్నారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. డీపీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్పీ డీవీ శ్రీనివాసరావుతో పాటు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పలు కూడళ్లలో పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పట్టణ వ్యాపారులు హోలీ పాటలు పాడుతూ పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో సిర్పూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటికి చేరుకొని రంగులు చల్లుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు నివాసంలో కార్యకర్తలు, పట్టణ వర్తకులు, నాయకులు, కార్యకర్తలు హోలీ వేడుకలు నిర్వహించారు. డీఎస్పీ రామానుజం, సీఐ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం ప్రజలు హోలీ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామాల్లో ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. మహిళలు, చిన్నారులు, యువతీ యువకులు నృత్యం చేస్తూ ఉల్లాసంగా గడిపారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండలంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతమైన గోలేటి టౌన్ షిప్‌లో పలువురు అధికారులు యువకులు రంగులను ఒకొరిపై ఒకరు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సీఐ బుద్ధ స్వామి, ఎస్సై చంద్రశేఖర్‌లతో పాటు పలువురు అధికారులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి కామ దహనంతో హోలీ పండుగ ప్రారంభమైంది. యువకులు, మహిళలు శుక్రవారం ఉదయం నుంచే రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించారు. మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న ప్రాణహిత పెన్‌గంగలో స్నానాలు చేశారు. పోలీసులు ఆ పరిసరాల ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో ఉదయం నుంచే హోలీ సందర్భగా రంగులు చల్లుకుంటూ సంబరాలు జరిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సిర్పూరు(టి) ఎస్సై ఎం.కమలాకర్ రంజాన్ మాసం, హోలీ పండుగ ఉన్నందున మండలంలోని మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



కలెక్టర్‌కు రంగు చల్లుతున్న సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా



హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్





ఎమ్మెల్యే హరీష్‌బాబుకు రంగు పూస్తున్న నాయకులు

బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల నుంచి బహిష్కరించినందుకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రవిందర్ ఆధ్యక్షతన బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నేరవేర్చలేక తమ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజలే అధికార పార్టీకి బుద్ధి చెబుతారన్నారు. ప్రతిపక్ష పార్టీల నోరునొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఈ విధానం సరైనది కాదని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చే వరకు అధికార పార్టీపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పారు. తాము ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటామన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ఛైర్మన్లు అలీబీన్ అహ్మద్, సంజీవ్‌కుమార్, పెంటు, మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, వినోద్, భీమేష్, తుకారాం, మల్లేష్, నిసార్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యను పట్టించుకోరా

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ప్రజలంతా సంతోషంతో జరుపుకుంటున్న హోలీ పండుగ రోజు కూడా కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా వారిని పస్తులతో ఉం చుతారా అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ ప్రశ్నించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఏడు నెలల నుంచి వేతనాలు రావడం లేదన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హస్టల్స్ డైలీవేజ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టీకం ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మెస్రం సీతారాం, జిల్లా నాయకులు సదాశివ్, ఇందు రమేష్, పతుబాయి, రాంబాయి, వసంత్‌రావు, జంగు, దివ్య తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఆశ్రమ పాఠశాలల వర్కర్లు

ప్రమాదకరంగా మూలమలుపులు



ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

తిర్యాణి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో పలు చోట్ల ఉన్నమూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. మండల కేంద్రం నుంచి నిత్యం వందలాది మంది మంచిర్యాల జిల్లా ఐబీ, తాండూర్, బెల్లంపల్లి, మంచిర్యాలకు రాక పోకలు సాగిస్తుంటారు. మండల కేంద్రం నుంచి మంచిర్యాల వైపునకు వెళ్లే దారిలో ఉన్న ఘాట్ సెక్షన్‌లో మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. నిత్యం ఘాట్ సెక్షన్‌లోని మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఒక ఆర్టీసీ బస్సు సైతం అదుపు తప్పింది.

మొర్రిగూడ పరిధిలో..

మొర్రిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఘాట్ సెక్షన్ వద్ద గల ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద అధికారులు ఎటువంటి సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొత్తగా ఈ ప్రాంతానికి వచ్చే వారు వాహనాలు నడపడం మరింత కష్టమవుతుంది. రాత్రి ఎక్కడ మూల మలుపు ఉందో కూడా తెలియని పరిస్థితి. అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు..



ఐబీ(తాండూర్) మీదుగా మండల కేంద్రానికి వచ్చే వాహనదారులు మూలమలుపు మీదుగా రాకకోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. మూలమలు పుల వద్ద ఒక్క సారిగా పెద్ద వాహనాలు వేగంగా రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు సూచిక బోర్డులతో పాటు వేగాన్ని నిరోధించేందుకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి.

- సుభాష్, ఆదివాసీ నాయకుడు, తిర్యాణి



ప్రమాదాలు జరుగుతున్న మూలమలుపు

మూగ వేదన

జిల్లా నుంచి పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. కొందరు దళారులు జిల్లాలోని సంతల్లో కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టించి నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

- యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా
- అర్ధరాత్రి వేళ వ్యాన్లలో తరలింపు
- కిక్కిరిసి ఎక్కిస్తుండడంతో ఊపిరాడక చనిపోతున్న మూగజీవాలు
- అధికారులు దాడులు చేస్తున్నా తగ్గని అక్రమార్కులు

కాగజ్‌నగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర, సిర్పూర్(టి) అంతర్రాష్ట్ర రహదారి మీదుగా పశువుల అక్రమ రవాణా యథే చ్ఛగా కొనసాగుతోంది. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దున ఉన్న మార్గాల్లో పశువులను వ్యాన్లలో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. పోలీసు అధికారులు తరుచూ దాడులు చేస్తున్నా అక్రమార్కులు తగడం లేదు. పశువులను వాహనాల్లో నిబంధనల ప్రకారం తరలించాల్సి ఉంది, వీటిని పక్కన పెట్టి ఇష్టారాజ్యంగా పరిమితికి మింగి ఊపిరాడకుండా తరలిస్తున్నారు. మార్గ మధ్యలో పశువులు మృత్యువాత పడితే రోడ్డుపక్కనే పడేసి వెళ్లిపోతున్నారు.



రెబ్బెన సమీపంలో పోలీసులు పట్టుకున్న వ్యాన్ (ఫైల్)

మహారాష్ట్ర కేంద్రంగా..

మహారాష్ట్ర కేంద్రంగా పశువుల అక్రమ రవాణా కొనసాగుతోంది. మహారాష్ట్ర బజారులో కారుచౌకలో పశువులను కొనుగోలు చేసుకొని వ్యాన్లలో అనుమతి పత్రాలు లేకుండా నేరుగా హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ అక్రమ రవాణాకు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారు సహకరిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. అర్ధరాత్రి తరువాతే మహారాష్ట్ర నుంచి నేరుగా వెంకట్రావుపేట బ్రిడ్జి మీదుగా సిర్పూరు(టి), కాగజ్‌నగర్, రెబ్బెన నుంచి హైదరాబాద్‌కు పశువులను అక్ర మంగా తరలిస్తున్నారు. ఈ వాహనాల ముందు ఏజెంట్లు కారు, బైక్‌పై వెళుతూ తనిఖీల సమాచారం చేరవేస్తుంటారు. దీంతో పశువుల అక్రమ తరలింపు నిరాటంకంగా కొనసాగుతోంది. కౌటాల మండల కేంద్రంలోని సంత నుంచి కొనుగోలు చేసినట్లు పలువురు పత్రాలు సృష్టిస్తున్నారు.

నిబంధనల ప్రకారం..

పశువులను వాహనాలు తరలించేందుకు యానిమల్ యాక్టు ప్రకారం పశు సంరక్షణ శాఖ అధికారి అనుమతి పొంది ఉండాలి, అలాగే ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్టు సర్టిఫికెట్ కూడా ఉండాల్సి ఉంటుంది. ఒక్కో వాహనంలో పశువుల సంఖ్య పరిమితంగా ఉండాలి. ప్రధానంగా వాహనంలో వెంటిలేషన్ కూడా ఉండాలి. బలవంతంగా గుంపులుగా కట్టివేయొద్దు. తగినంత ఆహారం, నీరు అందించాలి. శరీర భాగాలను గాయపరిచే విధంగా కట్టకూడదు. పశువులకు సంబంధించిన ఆరోగ్య ధ్రువీకరణ పత్రం, రవాణా అనుమతి పత్రం తప్పకుండా ఉండాల్సి ఉంటుంది. వీటితో పాటు గాయపడిన, వ్యాధులకు గురైన పశువులను తరలించకూడదు కానీ ఈ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పశువులను వాహనాల్లో తరలిస్తున్నారు. దీంతో పశువులు ఊపిరాడక మృత్యువాత పడుతున్నాయి. అధికారులు పశువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

అధికారుల దాడుల్లో..

రెబ్బెన మండలం తక్కలపల్లి బస్టాండు సమీపంలో ఎకో బ్రిడ్జి వద్ద 2024 ఆగస్టు 25న అక్రమంగా పశువులను తరలిస్తున్న ఐచర్ వాహనాన్ని పట్టుకున్నారు. ఇందులో 24 పశువులు స్వాధీనం చే సుకున్నారు. 3 ఎద్దులు, 21 ఆవులు ఉన్నాయి. కిక్కిరిసి ఎక్కించడంతో ఊపిరాడక 9 ఆవులు మృతిచెందాయి. ఈ విషయంపై ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

- సిర్పూరు(టి) మీదుగా 2024 సెప్టెంబరులో పశువులను వ్యాన్‌లో తరలిస్తుండగా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



- కాగజ్‌నగర్ పట్టణ సమీపంలో 2024 డిసెంబరులో తనిఖీల్లో భాగంగా వ్యాన్‌లో 10 పశువులు పట్టుబడ్డాయి. స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించారు.
- వాంకిడి సమీపంలో 2025 ఫిబ్రవరి 24న పశువులను అక్రమంగా తరలించేందుకు పొలంలో సిద్ధంగా ఉంచిన 24 పశువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పశువులను తరలించేందుకు తీసుకొచ్చిన వ్యక్తులపై కేసు నమోదు చేశారు.
- మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు 2025 మార్చి 7న ఎద్దుల లోడ్‌తో వెళుతున్న రెండు వ్యాన్లను పట్టుకున్నారు. అందులో ఉన్న 14 ఎద్దులను స్వాధీనం చేసుకొని కాగజ్‌నగర్ గోశాలకు తరలించారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న పరమేశ్వర్, వెంగల్‌దాస్, మోయిన్, మహబూబ్ భాస్కర్, సయ్యద్‌పై కేసు నమోదు చేశారు.

పశువులు అక్రమంగా తరలిస్తే చర్యలు..
రామానుజం, డీఎస్పీ, కాగజ్‌నగర్

పశువులను అక్రమంగా తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు సిర్పూరు(టి), కాగజ్‌నగర్‌లో వచ్చిన సమాచారం గతంలో దాడులు చేసి పశువులు స్వాధీనం చేసుకున్నాం. చట్ట ప్రకారం కేసులు నమోదు చేశాం. ప్రజలు సైతం అక్రమంగా పశువులు తరలిస్తున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.